విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 05 ఆగస్టు 2025 8 పేజీలు

'వెలిగొండ ప్రాజెక్టు'కు
నిధులు ఇవ్వాలి..

రిటైర్డ్ ఐపీఎస్ ఏబీ.వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - పెద్దదోర్నాల : వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే జిల్లాకు మేలు జరుగుతుందని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ.వెంకటేశ్వరరావు, ఆలోచన పరుల బృందం, సీపీఐ నాయకులు, రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తికి మరికొన్ని నిధులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో వీరు పర్యటించారు. దోర్నాల మండలంలోని కొత్తూరు గ్రామంలో గల పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సొరంగ పనులను వెంకటేశ్వరరావు, నీటిపారుదల రంగ విశ్లేషకులు టీ.లక్ష్మీనారాయణ, రైతు సంఘం సేవా సంస్థ అధ్యక్షులు అక్కినేని భవాని ప్రసాద్, రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్, సిపిఐ పార్టీ నాయకులు సోమవారం వెలుగొండ ప్రాజెక్టు సందర్శించారు. రెండవ సొరంగ మార్గం ద్వారా వెళ్లి, అక్కడ సొరంగ మార్గాన్ని పరిశీలించి, ఇంజనీరింగ్ అధికారులతోటి, మెగా అధికారులను వివరాలు అడిగి

- మిగతా 2 లో

గొట్టిపడియ గ్యాప్..ఆలోచన పరుల బృందం పరిశీలన

విశాలాంధ్ర-మార్కాపురం : పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాకిరణం పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టులో భాగమైన గొట్టిపడియ గ్యాప్‌ను ఆలోచన పరుల బృందం ప్రతినిథి ఏబీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సభ్యులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులకు వెలుగొండ ప్రాజెక్టు జెఈ రఘునాయక్ గ్యాప్ నిర్మాణ పనుల గురించి వివరించారు. 2010వ సంవత్సరంలో గ్యాప్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, నల్లమల రిజర్వాయర్ పరిధిలో మొత్తం మూడు గ్యాప్‌లు ఉన్నాయని వాటిలో గొట్టిపడియ, సుంకేసుల, అర్ధవీడు మండలంలోని కాకర్లలో మరొకటి ఉందని వివరించారు. నల్లమల రిజర్వాయర్ నీటి సామర్థ్యం 52 టీఎంసీలు ఉంటుందని కృష్ణానది నుంచి రెండు సొరంగాల ద్వారా 45 రోజుల పాటు నిరంతరం

- మిగతా 2 లో

అట్టహాసంగా ఏఎంసీ చైర్మన్‌ల
ప్రమాణ స్వీకారం

మంత్రి గొట్టిపాటి, డోలా, ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు హాజరు

విశాలాంధ్ర - గిద్దలూరు : సంక్షేమ పథకాలు అందరికీ అందేలా ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా పనిచేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం గిద్దలూరు కంభ మార్కెట్ యార్డు చైర్మన్, డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిలుగా మంత్రులు గొట్టిపాటి, డోల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు జిల్లా నాయకులు పాల్గొన్నారు. రవికుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందిస్తామని హామీని మరిచినట్లు అసత్య ప్రచారం చేస్తున్న ఏ పార్టీ అయినా రాబోయే కాలంలో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రశంసించక తప్పదని అన్నారు. ఆర్థిక పరిస్థితి అదోపాతలంగా ఉండగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని సూపర్ సిక్స్‌కు కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. ఒక మాటను పట్టుకొని గ్లోబల్ ప్రచారం చేస్తూ చంద్రబాబు హామీలు అమలు చేయలేడంటూ హడావిడి చేసే పార్టీలు రాబోయే కాలంలో ప్రజల నుండి ఘోర పరాభవాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గమనించి ప్రజా ప్రభుత్వం సంక్షేమ రాజ్యమైన తెలుగుదేశం చేస్తున్న ప్రతి పని ప్రజల ఆకాంక్షల అనుగుణంగా ఉంటుందన్నారు. డోల వీరాంజనేయులు స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను విస్తృత పరుస్తుందని అన్నారు. మొదట అమ్మకు వందనం, అన్నదాత సుఖీభవ ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు

- మిగతా 2 లో

ఆక్వా కంపెనీల వ్యర్థాలతో
బతకలేకున్నాం

- కట్టడి చేయకుంటే కనమరుగై పోతాం
- దమ్మనవారిపాలెంలో ఆక్వా ఫుడ్ పార్క్ కంపెనీలపై చర్యలు తీసుకోండి
- కలెక్టర్‌కు ఐదు గ్రామాల ప్రజల వినతి

విశాలాంధ్ర - బాపట్ల : పీల్చే గాలి..తాగే నీరు...పండే భూమి ఆక్వా కంపెనీల వ్యర్థాల రసాయనాల వల్ల కలుషితమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలకు చెందిన ఐదు గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళికి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా దమ్మనవారిపాలెంకు చెందిన మాడసాని బాలాజీ పలువురు మాట్లాడుతూ కర్లపాలెం మండల పరిధిలోని దమ్మనవారిపాలెంలో సతీష్ మెరైన్ అపర్ణ మెరైన్ ఛాయిస్ మెరైన్ అన్నం మెరైన్ అనే పేర్లతో నడుస్తున్న కంపెనీల నుంచి ప్రతిరోజు విషవాయువులు వ్యర్థ జలాలు వల్ల అనారోగ్యాలకు గురవుతున్నామని పర్యావరణానికి హాని కలుగుతుందని పేర్కొన్నారు. కంపెనీల దగ్గర పెద్ద లోతుగా చెరువులు తీసి అందులోకి ఆక్వా వ్యర్థాలు వదలడం వలన ఏడాదికి రెండు నుంచి మూడు పంటలు పండే భూములు నిస్సారంగా మారిపోతున్నాయని చెప్పారు. కంపెనీ యాజమాన్యాలు ఉద్దేశపూర్వకంగా వ్యర్థాలను వదులుతున్నారని దీంతో చుట్టుపక్కనున్న గ్రామాల్లో పొలాలు బీడు బారిపోతున్నాయని జీవనాధారమైన పంటలు పండక నష్టపోతున్నామని తెలిపారు. కంపెనీల నుంచి నిత్యం విషవాయువులు వెలువడుతున్నాయని దుర్వాసన పీల్చుకోలేక గ్రామాల్లో ఉండలేకపోతున్నామని వివరించారు. విషవాయువుల

- మిగతా 2 లో

బాధితులకు తక్షణమే న్యాయం చేయాలి

ఎస్పీ ఏఎస్.దామోదర్

విశాలాంధ్ర -ఒంగోలు : ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏఎస్.దామోదర్, పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీకోసం) నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదిదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని

- మిగతా 2 లో

విశాలాంధ్ర epaper.visalaandhra.com మంగళవారం 05 । ఆగస్టు । 2025

ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం చెప్పిన అన్ని పథకాలను అమలు చేసి తీరుతుంది అన్నారు. అడ్డగోలుగా ప్రభుత్వ ధనాన్ని దోచిపెట్టుకున్న నాయకులు ఇప్పుడు ప్రజల గురించి మాట్లాడటం ప్రజలు హర్షించడం లేదన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ నిరంతరము ప్రజల కోసం పోరాడుతున్న పనిచేస్తున్న ముత్తుముల అశోక్ రెడ్డికి ప్రజల నుండి మరింత సహకారం తోడ్పాటు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, దామచర్ల సత్య చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, గిద్దలూరు జనసేన ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబా బిజెపి అధికార ప్రతినిధి జేవి నారాయణ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన గిద్దలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య కంభం చైర్మన్ పూనూరి భూపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి గిద్దలూరు సొసైటీ చైర్మన్ బాలేశ్వరయ్య, మున్సిపల్ చైర్మన్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

నిధులు ఇవ్వాలి..

(మొదటిపేజీ తరువాయి)

అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా వెలుగొండ ప్రాజెక్ట్ అధికారులైన ఈఈ కృష్ణారెడ్డితో వెలుగొండ ప్రాజెక్టు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు ఎంతవరకు వచ్చింది లైనింగ్ ఎంతవరకు ఉన్నది, అన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాల ఈ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి వెలుగొండ ప్రాజెక్ట్ మొదటి టన్నెల్ సొరంగం పనులు దాదాపు 99 శాతం పూర్తి అయిందని, అధికారులు తెలియజేసినట్టు తెలిపారు. అలాగే రెండో సొరంగం పనులు యంత్రం ద్వారా అది కూడా దాదాపు ఐదు కిలోమీటర్ల మేర మాన్యువల్ వర్క్ ద్వారా చేశారని, బిల్డింగ్ ప్లాస్టిక్ ద్వారా చేశారని దాదాపు పనులు చేయాల్సి ఉందని తెలియజేశారు. లైనింగు ఫీడర్ కెనాల్కు, తొందరగా పూర్తి చేసినట్లయితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సత్యశ్యామలంగా ఉంటుందని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఫీడర్ కెనాల్ పనులను, నిర్వాసితులకు త్వరగా నిధులు అందజేసినట్లయితే ఈ ప్రాజెక్టు త్వరలో పూర్తి అవుతుందని తెలియజేశారు. దాదాపు రెండు సొరంగాలలో లైనింగ్ పూర్తి అయినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రాజెక్ట్ అధికారులతోటి, ఇంజనీరింగ్ అధికారుల తోటి వివరాలను అడిగి తెలుసుకున్నారు, సొరంగం పనులను ఎంతవరకు జరిగింది, లైనింగ్ ఎంతవరకు జరిగింది, ఇంకా ఎంతకాలం పడుతుంది అని విషయం అడిగి అధికారులు తెలుసుకున్నారు. అధికారులు ప్రాజెక్టు పక్కు పూర్తిగా వచ్చాయని తెలియజేశారు. ఇంజనీరింగ్ అధికారులు పూర్తి మ్యాప్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలోబాణాల రామయ్య సిపి ఎర్రగొండపాలెం నియోజకవర్గ కార్యదర్శి మార్కాపురం నియోజకవర్గ కార్యదర్శి అందే నాసరయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి విశ్వరూపాచారి,మన్నె సాంబశివరావు ఎర్రగొండపాలెం మండల కార్యదర్శి జి.గురునాథం పుల్లలచెరువు మండల కార్యదర్శి వైటి ఆంజనేయులు, పూరకట్టి తిరుమలయ్య, మరియు సిపిఐ నాయకులు మెగా ప్రాజెక్టు మేనేజర్ సతీష్, మెగా ఇంజనీర్ శ్రీనివాసరావు, వెలుగొండ ప్రాజెక్టు డి నిరంజన్, ఏయి ముక్తేశ్వరరావు పాల్గొన్నారు.

బృందం పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

నీరు వచ్చినట్లయితే రిజర్వాయర్ నిండుతుందని ప్రతినిథి బృందానికి వివరించారు. అలాగే గొట్టిపడియ గ్యాప్ వద్ద నుండే పశ్చిమ ప్రకాశంలోని పలు గ్రామాలకు నీటిని అందించేందుకు రిజర్వాయర్ను కూడా నిర్మించడం జరుగుతుందని ప్రాజెక్టు జెఈ వారికి వివరించారు. ఈ ప్రతినిథి బృందం వెంట ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, సీపీఐ రాష్ట్ర నాయకులు అందె నాసరయ్య, రాష్ట్ర రైతు సేవాసంఘం అధ్యక్షులు భవాని ప్రసాద్, సభ్యులు ఎన్ చక్రవర్తి, క్రిష్ణమూర్తి, సీపీఐ జిల్లా నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, కేవి కృష్ణగౌడ్, వైపాలెం నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి బాణాల రామయ్య, పార్టీ నాయకులు జీవీ గురునాథం, సీపీఐ నాయకులు దేవండ్ల శ్రీనివాసులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విశ్వనాథపురం విద్యార్థినీలు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని విశ్వనాథపురం గ్రామం నుండి 3 విద్యార్థినీలు ఎంపిక అయ్యారు.ఈనెల 31వ తేదీన జరిగిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అదహక్కు కమిటీ ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం గిరిజన గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి ఎంపిక జరిగింది. ఈ ఎంపికలో విశ్వనాథపురం జడ్పీహెచ్ ఎస్ విద్యార్థులను పాల్గొని అండర్ విభాగంలో ట్రయల్ రన్ లో 60 మీటర్ల లాంగ్ జంప్ హై జంప్ లో తువ్వదొడ్డి అమూల్య ప్రథమ స్థానం నిలివగా పి వి కావ్య ద్వితీయ స్థానం సాధించారు. కే.ఇందు అండర్ 16 విభాగంలో 60మీటర్లు, 600 మీ ప్రథమ స్థానం సాధించి ఈనెల బాపట్ల జిల్లా చీరాలలో 9 10 11 తేదీల్లో జరిగే 36వ రాష్ట్ర స్థాయి జూనియర్ సౌత్ జోన్ అథ్లెటిక్స్ మీటుకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మాగులూరి కోటేశ్వరరావు తెలిపారు. పాఠశాలలో జరిగిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయులు పిల్లలను అభినందించి రాష్ట్రస్థాయిలో కూడా బహుమతులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జీవీఎం రవీంద్రబాబు విద్యా కమిటీ చైర్మన్ గల్లా వెంకటనారాయణ, ఉప చైర్మన్ దారుల జయమ్మ ఉపాధ్యక్షులు పోలురాజు, ప్రసాదు, ఆంజనేయులు, నాసర్ మస్తాన్, స్వామి, తిరుపాలు, పేరయ్య, తార జ్యోతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు కమిటీల ప్రమాణ స్వీకారానికి తరలిన అర్ధవీడు నాయకులు

విశాలాంధ్ర-అర్ధవీడు : గిద్దలూరు మార్కెట్ యార్డ్ నందు గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డుల కమిటీ ప్రమాణ స్వీకారానికి అర్ధవీడు నుండి తెలుగుదేశం నాయకులు భారీగా తరలి వెళ్లారు. కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేయనున్న భూపాల్ రెడ్డికి, అర్ధవీడుకు చెందిన మోదాల సుధాకర్ రాకు డైరెక్టర్ పదవి ని ఇవ్వడంతో వారికి మద్దతుగా టిడిపి నాయకులు తరలి వెళ్లారు. మోదాల సుధాకర్ రావును డైరెక్టర్గా నియమించడంతో మండల తెలుగుదేశం నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ తనను కంభం మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా నియమించడం పట్ల గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కంభం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సుధాకరరావు తెలిపారు.

తక్షణ న్యాయం అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. అందిన ఫిర్యాదులపై పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి, తక్షణమే విచారణ జరిపి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, చీటింగ్/జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఇలా ఉన్నాయి.తన అవసరాల నిమిత్తం ఏటీఎంలో డబ్బులు జమ చేయడానికి వెళ్లగా మిషన్ పనిచేయలేదు. ఆ సమయంలో ఒక వ్యక్తి నెఫ్ట్ ద్వారా డబ్బులు పంపిస్తానంటూ డబ్బులు పంపినట్లుగా ఫేక్ మెసేజ్ చూపించి, అతనిని నమ్మించి, రూ.50,000/- తీసుకున్నాడు. అయితే డబ్బులు అకౌంటులో పడకపోవడంతో మోసం చేసాడని ఒంగోలు, వెంకటేశ్వర కాలనీకి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు. తనకు ఒక సంస్థలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి, నకిలీ ఉత్తర్వు పత్రాలు చూపించి, తన వద్ద నుంచి రూ.2 లక్షలు తీసుకుని ఉద్యోగం ఇప్పించకపోగా, తీసుకున్న డబ్బులు తిరిగి అడిగితే చల్లని చెక్కు ఇచ్చి మోసం చేశారని కందుకూరు టౌన్కు చెందిన ఓ మహిళ ఫిర్యాదు. ఎస్సీ/ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు పాల్గొన్నారు.

బతకలేకున్నాం..

(మొదటిపేజీ తరువాయి)

పిల్లటం వల్ల శ్వాసకోశ సమస్యలు చర్మవ్యాధుల బారిన పడుతున్నామని చెప్పారు.దమ్మనవారిపాలెం పంట పొలాల్లో తొలుత సతీష్ అనే అనే పేరుతో ఏర్పాటు చేసిన కంపెనీ నేడు అదే ప్రాంతంలో మూడు కంపెనీలుగా విస్తరించి ప్రజారోగ్యానికి హానికరం కలిగేలా చేస్తున్నారని తెలిపారు.ఈ కంపెనీల నుంచి నిత్యం వదులుతున్న వ్యర్థాలతో పంట కాలువల్లో ఉన్న నీరు రంగు మారి విషంగ మారుతున్నాయని ఆ కాలువల్లో నీరు తాగటం వలన పశువులు అస్వస్థతకు గురవుతున్నాయని పాడి పశువులు పాలు ఇవ్వటం లేదని గర్భంతో ఉన్న పశువులు ఊసుపోతున్నాయని తెలిపారు.ఆక్వా కంపెనీల వల్ల ఓవైపు పంటలు పండక పోగా మరోవైపు విషవాయువులతో సతమతమవుతున్నామని పశుసంపద కూడా హాని కల్గిస్తున్నారని ఎలా బ్రతకాలంటూ ప్రశ్నించారు. బిడారు దిబ్బ ఎత్తిపోతల పథకం కింద 250 ఎకరాలు పుచ్చకుర్తివారిపాలెం ఎత్తిపోతల పథకం కింద 220 ఎకరాలు అలాగే మరో 200 ఎకరాలు ఆక్వా సాగు భూములకు నీరు వెళు తుందన్నారు.ఆక్వా కంపెనీలు రసాయనాలు వాడటం వలన వ్యర్థాలను కాలువల్లో కలపడం వలన వ్యవసాయ పంటలకు ఆక్వా సాగు చేపడుతున్న రైతులు నష్టపోతున్నారని తెలిపారు.ఆక్వా కంపెనీ యాజమాన్యాలకు అనేక పర్యాయాలు చెప్పిన వినటం లేదని వారి ప్రవర్తనలో ఎటువంటి మార్పు రావటం లేదన్నారు.

ఈ ఆక్వా కంపెనీల వల్ల భవిష్యత్తులో మా గ్రామాలు కనుమరుగే ప్రమాదం ఉందని మా విన్నపం ఆలకించాలని విజ్ఞప్తి చేశారు.కంపెనీల నుంచి వచ్చే వ్యర్థజాలాలు తక్షణమే ఆపాలని గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరారు.ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.

ఉద్యమాల ద్వారా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

ఆలోచనాపరుల వేదిక ప్రతినిధి బృందం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ఉద్యమాలను ఉధృతం చేసి ఈ ప్రాంత సమస్యలను ఉద్యమాల ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆలోచనా పరుల వేదిక బృందం తెలిపింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏ.బి.వెంకటేశ్వరరావు,రైతు సేవా సంస్థ అధ్యక్షులు అక్కినేని భవానీ ప్రసాద్,,నీటిపారుదల రంగ విశ్లేషకుడు టి.లక్ష్మీనారాయణ, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి నిపుణుడు డి.కృష్ణ మూర్తి నాయుడు, ఏపీ రైతుసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.వి.వి.ప్రసాదులు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్ట్ స్థితిగతులపై అధ్యయనం చేయడానికి ఈ బృందం వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తోంది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏ.బి.వెంకటేశ్వ రరావు, టి.లక్ష్మీనారాయణకు తీగలేరు సాధన సమితి సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. తీగలేరు 5 కాలువను చిన్నకండ్లేరు రిజర్వాయర్ వరకు పొడిగించి, తీగలేరుకు నిధులు కేటాయించి కాలువ పనులు చేపట్టే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, తీగలేరు కాలువ ఈ ప్రాంతానికి అత్యవసర మని వినతి పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్రముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ఉదయం ద్వారా వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఏ.బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఉద్యమాలను ఉధృతం చేయాలని, ఈ ప్రాంత సమస్యలను ఉద్యమాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని,అందరూ కలసికట్టుగా ఉద్యమిస్తేనే తీగలేరు 5 కాలువ ను సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో తీగలేరు సాధన సమితి సభ్యులు కొర్లకుంట.జానకి రఘు, జి.వి.గురునాథం, జి.భాస్కర్ రెడ్డి, కె.కోటిరెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల.రామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవేండ్ల.శ్రీనివాస్, కె.వి.కృష్ణ గౌడ్,సాంబశివరావు, వై.శివయ్య, రైతుసంఘం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

'పేస్'లో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సర తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నుండి ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సర తరగతులు ఘనంగా ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఫెక్ట్రానిక్స్ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో దాసరి రామకృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమ వృత్తి విద్యా నైపుణ్యాలను మెరుగుపరచుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించుటకు అవసరమైన అన్ని సదుపాయాలు పేస్ కళాశాలలో ఉన్నాయని తెలియజేశారు. విద్యార్థులందరూ ఈ సౌకర్యాలు అన్నిటిని ఉపయోగించుకొని భవిష్యత్తులో ఉన్నతమైన ఉద్యోగాలు సాధిస్తారని ఆకాంక్షను వెలిబుచ్చారు. నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ మా కాలేజీ మీద నమ్మకం పెట్టుకొని, అప్పన్లు పెట్టుకొని 100శాతం అడ్మిషన్లు భర్తీకి సహకరించిన విద్యార్థినీ విద్యార్థులకు తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ డీన్ అకాడమిక్స్ సి వి సుబ్బారావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ ఎం రమణ బాబు, డీన్- ప్రథమ సంవత్సరం సుబ్బా రావు, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ మేరీ జోన్స్ మేడం, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి కోటిరెడ్డి వివిధ భాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొని విజయవంతం చేశారు.

ఒంగోలులో సీపిఐ ప్రచారం ముమ్మరం

విశాలాంధ్ర- ఒంగోలు : ఈనెల 20వ తేదీ నుండి ఒంగోలులో జరగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభలు పురస్కరించుకొని ఒంగోలు నగరంలో ప్రచారం ముమ్మరం చేశారు. సిపిఐ శ్రేణులు నగరంలోని పలు ప్రాంతాలలో కరపత్రాల ద్వారా ప్రచారం చేయడమే కాకుండా ప్రజల నుండి మహాసభల నిర్వహణకు అవసరమైన నిధి కూడా వసూలు చేస్తున్నారు. ఒంగోలు నగరవాసులు సిపిఐ శ్రేణులను సాదరంగా ఆహ్వానిస్తూ తమ సమస్యలను నాయకుల ముందు ఉంచుతున్నారు, చట్టసభలలో వామపక్షాలు లేని లోటు స్పష్టంగా తెలుస్తుందని పేర్కొంటున్నారు. అధికారంలోకి వచ్చిన పార్టీలు చట్టసభలు వేదికగా ప్రజలపై మోపుతున్న భారాలను, విద్యుత్ చార్జీలను, నిత్యవసర వస్తువుల ధరల బాదుడును వామపక్ష పార్టీలు చట్ట సభలలో లేని కారణంగా అధికార పార్టీని ప్రశ్నించే నాయకుడే కరువయ్యారని వాపోతున్నారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు మురళి కృష్ణ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సాయి,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ నాగభూషణం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్, సి బాలు, చంద్ర, తేజ, అరుణ, వెంకట్ రెడ్డి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురికి పోలీస్ ఉద్యోగాలు

విశాలాంధ్ర-దొనకొండ: ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ నియామక ఫలితాల్లో మండలంలో 5 మంది పోలీస్ ఉద్యోగం సాధించాలన్న కలను సాకారం చేసుకున్నారు. స్థానిక గుట్టమీదపల్లికి చెందిన అనిశెట్టి సాయికుమార్, ఇండ్లచెరువుకు చెందిన జి.వెంకటరమణ సివిల్ కానిస్టేబుళ్లుగా, రామాపురానికి చెందిన దుగ్గెంపూడి ఏడుకొండలు, వల్లపునేని పల్లెకు చెందిన మంచాల నాగయ్య, కొచ్చెర్లకోటకు చెందిన యం.నాగరాజు ఏపీఎస్పీ కానిస్టేబుళ్ళుగా ఎంపికయ్యారు. జనవరిలో ఈవెంట్స్, జూన్‌లో వ్రాత పరీక్షలో పట్టుదల, నిరంత కృషితో శ్రమించి ఈ విజయాన్ని అందుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, మండల ప్రజలు వారి కృషిని అభినందించారు.

గర్భిణులు పోషకాహారాన్ని తీసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గర్భిణులు పోషకాహారాన్ని తీసుకోవాలని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ కేపీ రాజు అన్నారు. మండలంలోని మారెళ్ళ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సోమవారం గర్భవతులకు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గర్భవతులు బలమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి గర్భవతి తప్పనిసరిగా ఐరన్ మాత్రలు వేసుకోవాలన్నారు. అంగనవాడి కేంద్రాల ద్వారా అందించే ఆవు పాలు, కోడిగుడ్డు, చిక్కిలు, ప్రత్యేక ఆహార పదార్థాలు ప్రతిరోజు తీసుకున్నట్లయితే రక్తహీనత లేకుండా ఉంటారని అన్నారు. గర్భవతులు కాన్పు అయ్యేవరకు వరకు ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవాలన్నారు ప్రధానోపాధ్యాయుడు సురభిఆదామ్, వైద్య సిబ్బంది సిహెచ్ నాగేశ్వరరావు, పద్మావతి, ఏవి రమణకుమారి, పి.గాయత్రి, నరసింహం, శ్రీదేవి, రోజా, నాగేశ్వరమ్మ, రాజ్యం పాల్గొన్నారు.

కదిరికి వివాహ ఆహ్వానం

విశాలాంధ్ర-సిఎస్‌పురం : ఈ నెల 7వ తేదీన జరిగే తమ కుమారుడు మహేష్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని జంగంవారిపల్లి గ్రామానికి చెందిన గెనుపల శ్రీనివాసులు రెడ్డి ఆదివారం కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథిని శీలంవారిపల్లిలో కలిసి సోమవారం వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మూరం కాశిరెడ్డి,కళాశాల ఇంజినీర్ నిమ్మల శ్రీనివాసులు, రోశయ్య పాల్గొన్నారు.

కంభం నుండిచి తరలిన టీడీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర-కంభం : గిద్దలూరు నియోజకవర్గంలోని గిద్దలూరు మార్కెట్ యార్డ్‌లో జరుగుతున్న గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్‌ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో కంభం నుంచి కార్యకర్తలు తరలి వెళ్లారు. సందర్భంగా అతార్ షేక్ హుస్సేన్ మాట్లాడుతూ ఆగష్టు 15 నుండి రాష్ట్ర మహిళలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నారని గుర్తుచేశారు. అదేవిధంగా ఆగస్ట్ 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు కోడ్‌తో పంపిణీ చేస్తున్న నేపథ్యంలో మీ కార్డులలో కుటుంబ సభ్యుల మార్పులు, చేర్పులు ఏమైనా ఉంటే ఆలోపు చేసుకోగలరని తెలిపారు. ప్రస్తుతం గ్రామ వార్డు సచివాలయాలలో సభ్యుల తొలగింపు, జోడింపు, వివరాల సవరింపులు, కొత్త కార్డుల మంజూరు వంటి ఆప్షన్స్ జరుగుతున్నాయని తెలిపారు.

సచివాలయానికి ప్రింటర్ బహూకరణ

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెద అలవలపాడు సచివాలయానికి రూ.14వేలు విలువచేసే ప్రింటర్‌ను మండల నాయకులు పువ్వాడి నాగరాజు సోమవారం సచివాలయ అధికారులకు అందజేశారు. సచివాలయంలో ప్రింటర్ పనిచేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సిబ్బంది నాగరాజు దృష్టికి తీసుకెళ్లడంతో మానవతా దృక్పథంతో స్పందించిన నాగరాజు వెంటనే ప్రింటర్ సహకరించారు. నాగరాజు మాట్లాడుతూ సచివాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు బాధ్యత వహించాలని వివిధ పనులపై సచివాలయానికి వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగాలన్నారు. అనంతరం ప్రింటర్ బహూకరించిన నాగరాజుకు సచివాలయ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'లో ఫిర్యాదులు పరిష్కారిస్తాం

విశాలాంధ్ర - తాళ్లూరు: ప్రజా పరిష్కార వేదికలో అందిన అర్జీలకు త్వరిత గతిన పరిష్కారం అందిస్తామని తహసీల్దార్ బివి రమణా రావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఎంఈఓ జి సుబ్బయ్య, ఏపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ హనుమంత రావులు పాల్గొన్నారు. ఉమ్మడి సర్వేతో పాటు పలు సమస్యలపై వినతులు అందించారు.

పోలేరమ్మ తల్లి విగ్రహానికి గ్రామోత్సవం

విశాలాంధ్ర -తాళ్లూరు: నాగంబొట్ల పాలెంలో పోలేరమ్మ తల్లి కొలుపులు ఘనంగా భక్తి శ్రద్ధలతో రెండవ రోజు సాగాయి. నూతన పోలేరమ్మ తల్లి , బొల్లి ఆవులు, పావనం , వీర తాళ్లకు గ్రామోత్సవం సాంప్రదాయ పద్దతులతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో భక్తి భావం నెలకొన్నది. అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్ష బృందం పరిశీలన

విశాలాంధ్ర -తాళ్లూరు: స్వచ్ఛ సర్వేక్ష బృందం బెల్లంకొండ వారి పాలెం పంచాయితీలో క్షేత్ర సర్వేను నిర్వహించారు. ఇంటింటికి తిరిగి పారిశుధ్యం, ఇంకుడు గుంతలు పరిశీలించి స్వచ్ఛతపై ప్రజలను పలు ప్రశ్నలు అడిగి సేకరించారు. పాఠశాలను, డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచి పోశం సుమలత, శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ గూడ సరస్వతి, ప్రభాకర్ రెడ్డి, గ్రామకార్యదర్శి శ్రీ వల్లి, డీపీఓ కార్యాలయ సిబ్బంది ఖాజావలి, రవి, విజయవాడ సెంట్రల్ కార్యాలయ సిబ్బంది భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు చుండూరు నరమేధ స్మారక సభలు

- నిర్వహించాలని దళిత నేత నీలం విజ్ఞప్తి

విశాలాంధ్ర-ఒంగోలు : రేపు చుండూరు దళిత నరమేధ స్మారక సభలు జరపాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు దళితులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర రావు మాట్లాడుతూ 1991 ఆగస్టు 6న గుంటూరు చుండూరులో మాల పల్లిని చుట్టుముట్టి కాంగ్రెస్ పార్టీకి చెందిన రెడ్డి కుల హంతకు మూక పదిమందిని దారుణంగా నరికి చంపారన్నారు అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురు మల్లి జనార్దన్ రెడ్డి హయాంలో ఇన్స్పెక్టర్ సాయిబాబా కనుసన్నల్లో మాలలను నిరాయుధలను చేసి ఇళ్లల్లో నుంచి బయటికి తరిమి నర హంతకుల్ల రెడ్ల మూకకు హత్యాకాండకు పోలీసులు ప్లాన్ చేశారు అన్నారు. మాలపల్లిని చుట్టుముట్టి పిల్లల్లో ఉన్న కత్తులు, గడ్డపారలతోటి, కత్తి పీటలు కూడా స్వాధీనం చేసుకొని చుండూరు దళిత హత్యాకాండకి కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో మారణ హోమానికి ఖాకీ సహకారం అందించారు అన్నారు. రాష్ట్రంలోనే కాంగ్రెస్ దళిత వ్యతిరేక రాజ్యాంగ వ్యతిరేక ఫ్యూడల్ పాలనపై దేశ రాజధాని ఢిల్లీలో చుండూరు దళిత ఉద్యమం జరిగింది అన్నారు. అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కలిసి తరువాత రాష్ట్రపతిని కలవడానికి 16 మంది దళిత ఎంపీలు వెళ్తే బ్రాహ్మణుల రాష్ట్రపతి అనుమతి నిరాకరించారు చుండూరు దళిత ఉద్యమమునుండే దళితుడు రాష్ట్రపతి కావాలని నినాదం ఏర్పడి నారాయణన్ అనే దళితుడు రాష్ట్రపతిగా తదుపరి నియమించబడ్డారు అన్నారు. దేశ దళితుల వజ్రాయుధమైన ఎస్సీ ఎస్టీ అక్ట్ చుండూరు దళితుల ఫలితమే అని అందుకే ఈనెల 6న దళిత నర మీద మారక సభలు నిర్వహించాలని దళిత సంఘాలకు హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకు మని రవి, దేవరపల్లి గోపి, కసి కుర్తి, ఆమెన్ రాజు, మేకల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్

విశాలాంధ్ర -ఒంగోలు టౌన్: ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నూతన ఫ్రీడమ్ ప్లాన్ ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్ లో రూజ రూపాయి రీఛార్జితో 30 రోజుల వ్యాలిడిటీ, అపరిమిత కాలింగ్, రోజుకు రెండు జిబి డేటా, రోజుకు 100 మెసేజ్ఎ , ఉచిత సిమ్ కార్డు, ఇవ్వనున్నట్లు బిఎస్ఎన్ఎల్ గుంటూరు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ సప్పరపు శ్రీధర్ తెలిపారు.

రైతుల ఆనందం చూసి ఓర్వలేక విమర్శలు

- తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్ట్‌తో వైసీపీ మీడియా సమావేశాలు
- వైసీపీ నేతలపై గొట్టిపాటి లక్ష్మి ధ్వజం

విశాలాంధ్ర-దర్శి : రైతుల కళ్ళల్లో ఆనందం చూసి వైసీపీ నేతలు ఓర్వ లేక పోతున్నారని దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి ధ్వజమెత్తారు. దర్శి లోని టిడిపి కార్యాలయంలో గొట్టిపాటి లక్ష్మి మీడియా సమావేశం నిర్వహించారు. లక్ష్మి మాట్లాడుతూ దర్శి మండలం వీరాయపాలెంలో సీఎం చంద్రబాబు సభ సూపర్ సక్సెస్ చేసిన దర్శి నియోజకవర్గ ప్రజలకు జేజేలు తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చం నాయడుకి, జిల్లా ఇన్చార్జి మంత్రి దేవదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డికి, ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డికి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకి, జిల్లా ఎస్పీ దామోదర్‌కి, మా కూటమి నేతలు, కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు ప్రజలకు పేరుపేరునా నమస్కారాలు తెలిపారు. మంచి చేస్తుంటే ఒక చెయ్యి వేయాలి చేయూతనందించాలి, అంతేకానీ వైసీపీ నేతలు విమర్శలు చేయడం సరికాదన్నారు. దరిశి ఎమ్మెల్యే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసి రైతుల మోములో ఆనందం చూస్తుంటే ఓర్వలేక తాడేపల్లి స్క్రిప్టును చదివి హేళన చేయడం ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నామని విమర్శించారు. రైతుల పొలంలో కూర్చొని నడి ఎండను సైతం లెక్కచేయకుండా 75 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రివర్యులు రైతులతో కలిసి మహత్తరమైన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులకు అంకితం చేయడం వైసీపీకి హేళనగా ఉందన్నారు. నియోజకవర్గంలోని దొనకొండ, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల టిడిపి అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, మరెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి, దర్శి, దొనకొండ టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, తోహిద్, రాష్ట్ర మహిళా నాయకురాలు శోభారాణి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, సోమేపల్లి శ్రీను, సానే సుబ్బయ్య, నీటిసంగం డి సి అధ్యక్షులు ఎలిగొండా రెడ్డి, మంచుమాటి శ్రీనివాసరావు, క్లస్టర్లు, దర్శి మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు ఉన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

బాపట్ల జిల్లా ఏఐటీయూసీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ కన్వీనర్ సింగం వాణిశ్రీ డిమాండ్

విశాలాంధ్ర - రేపల్లె : యాప్స్ భారం,ఆన్లైన్ వర్క్,ఎఫ్ఆర్ఎస్ చేయలేక అంగన్వాడీలు అనారోగ్యాలు బారిన పడుతున్నారని దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ కన్వీనర్ సింగం వాణిశ్రీ డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద మొబైల్ ఫోన్స్ తిరిగి ఇచ్చివేస్తూ ఫోన్లతో నిరసన తెలియజేసిన అనంతరం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా మాట్లాడుతూ అంగన్వాడీలకు అనేక రకాల యాప్స్ తీసుకొచ్చి పని భారం పెంచారు.ఇప్పుడు ఆగస్టు 1 తేదీ నుండి లబ్దిదారులకు ఎఫ్ఆర్ఎస్ చేయాలని కొత్త నిబంధన వల్ల ఫోన్స్ పనిచేయక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. యాప్లో పనిచేయకపోతే మెమొలు ఇస్తామని బెదిరిస్తున్నారు. దీనితో రాష్ట్రంలో చాలాచోట్ల పని ఒత్తిడి వల్ల అనారోగ్యాలతో అంగన్వాడీలు హాస్పటల్లో చేరుతున్న పరిస్థితి,ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత యాప్ లు అని కలిపి ఒక యాప్ గా తీసుకొస్తామని హామీలుస్తూ,కొత్త ఫోన్లు ఇస్తామని ప్రతినెలా చెప్తూ వచ్చారు,గత్యంతర లేని పరిస్థితుల్లో పనిచేయని ఫోన్లను తిరిగి ప్రాజెక్ట్ ఆఫీసుల్లో అందజేస్తున్నాము అని వివరించారు. ప్రభుత్వం వెంటనే 5 జీ తో కూడిన నూతన ఫోన్లు ఇవ్వాలని, ఆన్లైన్ పని భారాని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం బాపట్ల జిల్లా కన్వీనర్ సింగం వాణిశ్రీ, త్రివేణి, నాగలక్ష్మి, అంజలి, నసీమా సుల్తానా, తబిత, అరుణ ఇంకా ఇతర అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు మృతి

విశాలాంధ్ర-దర్శి : దర్శికి చెందిన ఎస్ఐ మార్తుల వెంకటేశ్వర రెడ్డి కుమారుడు ఖగోల్ రెడ్డి (31) బెంగుళూరులో డేటా సెంటర్‌లో ప్రవేటు ఉద్యోగం చేస్తున్నాడు. గత 4 సంవత్సరాలుగా లండన్‌లో ఉండి మాస్టర్ ఎంబిఏ పూర్తి చేసి గత మార్చిలో ఇండియాకి వచ్చి బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితుడితో కలిసి బెంగుళూరు పస్కోట్‌లో ఉదయం 4 గంటలకు బిర్యానీ కి మోటార్ సైకిల్ పై వెళ్ళి చూడగా అక్కడ హోటల్ తీయక పోవుటతో వెనుక తిరిగి వస్తున్న సందర్భంగా అవిలలియ పోలీస్ స్టేషన్ పరిధిలో హై వే ఫ్లై ఓవర్ పై స్నేహితుడి హెల్మెంట్ కింద పడింది. మోటార్ సైకిల్ వెనుక భాగంలో కూర్చుని ఉన్న ఖగోల్ రెడ్డి దిగి తెస్తున్న సమయంలో హై వే మీద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టగా హై వే నుంచి కింద సర్వీస్ రోడ్ మీద పడి తలకు తీవ్రంగా గాయపడిన ఖగోల్ రెడ్డి అక్కడకక్కడే మృతి చెందాడు. సోమవారం బెంగుళూరులో ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించారు. మంగళవారం దర్శిలో అంత్య క్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటేశ్వరరెడ్డికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఏకైక కుమారుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

దర్శిలో తల్లి పాల వారోత్సవాలు

విశాలాంధ్ర-దర్శి : ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ సిహెచ్ సుభాషిణిఆధ్వర్యంలో సోమవారం దర్శి పురపాలక సంఘం రామాలయం గుడి శివాలయం విది లో అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. దర్శి ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు, సుభాషిని, అనురాధలు మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు దర్శి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించ బడుతున్నాయని వారు తెలిపారు. పుట్టిన పిల్లలకి తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలని, డబ్బా పాలు వాడరాదని అప్పుడే బిడ్డ పుష్టికరంగా ఉంటాడని వారు తెలిపారు. తల్లి తమ బిడ్డలకు ముర్రిపాలు మరిచిపోకుండా ఇవ్వాలని అప్పుడే బిడ్డ క్షేమంగా, ధృడంగా ఉంటారని వారు పేర్కొన్నారు. అనంతరం తల్లి పాలు ముద్దు, డబ్బా పాలు వద్దు అనేనినాదంతో తల్లులతో ర్యాలీనిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడి టీచర్స్ నాగజ్యోతి ,రవణమ్మ, విజయమ్మ ఎమ్మెస్ కె సరస్వతి, ఆశ వర్కర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని, హాస్టల్‌ను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని చీమకుర్తి ఎమ్మార్వో బ్రహ్మయ్యకు ఎస్.ఎఫ్.ఐ.జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి, జిల్లా సహ కార్యదర్శి దేవరాజు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఎస్సీ హాస్టల్ సమస్యలకు నిలయంగా మారిందని, భోజనం రుచికరంగా లేదని కిటికీలకు మెస్‌లు లేవని వార్డెన్ విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని, ఒక హాస్టల్ బాధ్యత అయినప్పటికీ చీమకుర్తిలో నివాసం ఉండటం లేదని తెలియజేశారు. సమస్యల గురించి చెప్పుకోవాలి అంటే హాస్టల్లో ఉండే పిల్లలకు వార్డెన్ ఎప్పుడు అందుబాటులో లేరన్నారు.

పసుపుమయంగా గిద్దలూరు

విశాలాంధ్ర - గిద్దలూరు : తెలుగు నేల పచ్చబడిందా ...అన్నట్టుగా జరిగిన మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవుల ప్రమాణ స్వీకారం తెలుగుదేశం శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. తెలుగుదేశం జెండాను ఊపుతూ ముత్తుముల అశోక రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ప్రశంస తో కూడిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విజయ స్వరాలు గిద్దలూరులో మిన్నంటాయి. గిద్దలూరు కంభం మార్కెట్ కమిటీ ఛైర్మన్లు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం సోమవారం వైభవంగా జరిగింది. గిద్దలూరు ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్లు లో కూటమి కి చెందిన తెలుగుదేశం బిజెపి పార్టీలను కూడా కలుపుకొని చేసిన మొదటి బహిరంగ సభ గిద్దలూరులో ప్రకంపనాలు పుట్టించింది. ఒకవైపు జనసేన మరోవైపు బిజెపి నాయకులు సమిష్టిగా ప్రజలను కార్యకర్తలను తరలించడంలో సఫలీకృతమయ్యారు. స్థానిక సంస్థలకు మరికొద్ది కాలమే ఉండడంతో పార్టీ అధినాయకత్వంలో ముత్తుముల మరోసారి మార్కులు కొట్టేశాల ప్రతి ఊరు నుండి కార్యకర్తలను గ్రామగా ఉన్న తరలివచ్చేలా పకడ్బందీ ప్రణాళిక వేశారు. దీంతో తెలుగుదేశం పార్టీ ఇప్పటివరకు చేసిన సభలన్నిటిలో కంటే ఇదే విజయవంతమైన భారీ సభ కావటం ముత్తుముల అశోక్ రెడ్డికి ప్లస్ మార్కులు తెచ్చిపెట్టింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరో మంత్రి డోల వీరాంజనేయులు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అగ్రభాగాన నిలువగా మిగతా శాసనసభ్యులు నాయకులు ఈ సమావేశం హాజరయ్యారు. ముక్తకంఠంతో అశోక్ రెడ్డి ని తిరుగులేని నేతగా నాయకులు అభివర్ణించారు. కార్యకర్తలు సైతం తమ అధినాయకుడు అశోక్ రెడ్డి కి మంత్రి పదవి దగ్గర భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావడం మనసులో మాట బహిరంగానే కార్యకర్తలు మంత్రి పదవి మంత్రి పదవి అంటూ నినాదాలు చేశారు. ఏదైనా పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఏఎంసీ ఛైర్మన్ ల ప్రమాణ స్వీకారం కొత్త ఉత్సాహాన్ని లేపింది.

'క్విస్'లో ఘనంగా విద్యార్థులకు స్వాగతం

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో 2025 - 26 విద్యాసంవత్సరం బీటెక్ విద్యార్థుల స్వాగత (ఇనాగురల్) కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా క్విస్ కళాశాలను ఎంచుకున్న విద్యార్థులకు స్వాగతం చెప్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి మొదటి ఏడాది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా మొదట సరస్వతి పూజ నిర్వహించారు. సూర్య కల్యాణ్ చక్రవర్తి కాలేజీ పెట్టిన మొదటి ఏడాది 180 మంది విద్యార్థులు చేరారని, ఆ సంఖ్య ఇప్పుడు దాదాపు 2వేలకు చేరిందని అన్నారు. 27 ఏళ్లలో విద్యాసంస్థల్లో ఎన్నో మార్పులు వచ్చాయని, ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా, అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో క్వాలిటీ విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ శ్రీగాయత్రి, కళాశాల డీఏఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి. సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, హెచ్ వోడీ డాక్టర్ గంటా శ్రీనివాసరావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్య మెహర్, శ్రీ నిడమానూరి ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ చెంచు ప్రసాద్, డీన్లు, డైరెక్టర్లు, హెచ్ వోడీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మ్మ్మాటికీ యాజమాన్యాల తప్పిదమే

సంతమాగులూరు ఏఐటీయూసీ అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాషా

విశాలాంధ్ర - సంతమాగులూరు : బల్లికురవ మండలంలోని సత్యకృష్ణ క్వారీలో పనిచేస్తూ బండరాళ్ల కిందపడి చనిపోవడం దిగ్భ్రాంతికి గురి చేసిందని మృతులకు ఏఐటీయూసీ,సీపీఐ పార్టీ తరపున సంతమాగులూరు ఏఐటీయూసీ అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాషా సంతాపం వ్యక్తం చేశారు.ఈ ఘోర తప్పిదం యాజమాన్యం నిర్లక్ష్యమే కారణం, చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.50లక్షలు,తీవ్రంగా గాయపడిన వారికి రూ.20లక్షలు, స్వల్పంగా గాయాలైన వారికి రూ.2 లక్షల పరిహారాన్ని సత్య కృష్ణ గ్రానైట్ యజమానే చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వం ఖర్చుతో మృతదేహాలను వారి స్వస్థలాలకు చేర వేసేందుకు చొరవ చూపాలని,ప్రమాదానికి కారకులైన సదరు గ్రానైట్ క్వారీ నిర్వాహకులపై కేసులు నమోదు చేసి,కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికుల చట్టాలను కాలరాస్తూ, సెలవు దినాలు ఆదివారం కూడా పని చేయించారన్నారు.పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు.పని ప్రదేశంలో కార్మికుల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అధికారులు కూడా గనుల యజమానులకు అనుకూలంగా నడుచు కుంటూ జేబులు నింపు కుంటున్నారన్నారు.భద్రతా ప్రమాణాలు పాటించని క్వారీలపై కొరడా ఝుళిపించాలన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మండలం సింగరకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన పాలకమండలి సభ్యులు చేత దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పి.శ్రీనివాసరావు సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం సభ్యులు ట్రస్టు బోర్డు చైర్మన్‌గా గుంజి శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ గుంజి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

నేడు విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద ఆందోళన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రజలకు ఆర్థిక దోపిడీకి గురి చేసే స్మార్ట్ మీటర్లను బిగించరాదంటూ వామపక్ష పార్టీల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద నిర్వహించ తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ పిలుపునిచ్చారు.సోమవారం చెరుకుపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించడంతో విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం పడుతుందని ఆయన చెప్పారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద వామపక్ష పార్టీల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ కోరారు.ఈ కార్యక్రమంలో ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి ఎన్టీఆర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ రమాదేవి సోమవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల నిర్వహించారు.తల్లిపాల వలన బిడ్డలకు కలిగే ప్రయోజనాల గురించి గర్భవతులకు అవగాహన కల్పించారు.బిడ్డ పుట్టిన అరగంటలోపు ముర్రుపాలు తాగించడం వలన బిడ్డలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.బిడ్డ పుట్టాక ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మౌనిక,యేసు దయమ్మ,షకీరా పాల్గొన్నారు.

కేవీపీని కలిసిన పగడాల

విశాలాంధ్ర - గిద్దలూరు : కాంగ్రెస్ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రపురం గిద్దలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పగడాల రంగ స్వామి సోమవారం కలిశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ చిరకాలవంచ రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి ప్రధానమంత్రి చేయాలని సంకల్పాన్ని ప్రతి ఒక్కరు కృషిచేసి ఆ దిశగా పనిచేయాలని కెవిపి రామచంద్రరావు ఆదేశించారు.

తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి

విశాలాంధ్ర - పర్చూరు : తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ పర్చూరు ప్రాజెక్టు పరిధిలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో సీడీపీవో సుభద్ర అధ్యక్షత వహించాగా ఎమ్మార్వో బ్రహ్మయ్య, ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్,డిప్యూటీ ఎంపీడీవో కొసనా సత్యనారాయణ,మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు తప్పనిసరిగా తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని తెలియజేశారు. మొదటి గంటలో అందించే తల్లిపాల వలన వ్యాధులు త్వరగా వ్యాప్తి చెందకుండా ఉంటాయని,బ్రెయిన్ డెవలప్మెంట్ శిశువుకు ఉంటుందని తద్వారా భవిష్యత్తులో తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా ఉంటుందని,తల్లుల్లో డయాబెటిస్ కూడా రాకుండా ఉంటుందని తెలిపారు. కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తల్లులు,కార్యకర్తలు, సూపర్‌వైజర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సోమేశ్వర స్వామి లింగ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామంలో శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో సోమేశ్వర స్వామి లింగ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది.పుట్టా నాగేశ్వరరావు, బసవమ్మ దంపతుల కుమారులు,పుట్టా చంద్రశేఖర రావు,దంపతులు, ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కోటప్పకొండ దేవాలయ అర్చకులు ఫణీంద్ర అర్చక బృందం వేద మంత్రాలతో,వేకువ జాము నుంచి గోపూజ,నవగ్రహాల పూజ హోమాలు,యజ్ఞాలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు తిలకించారు.ఈ కార్యక్రమంలో ఆలయనే నిర్వాహకులు వంకాయలపాటి సుబ్బారావు,సాంబశివరావు,శంకర్,శివయ్య,వాసం,వీరస్వామి తదితరులు నిర్వహణ బాధ్యతలు నిర్వహించారు.

తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠం

- సీడీపీవో ఎం.అనసూయ

విశాలాంధ్ర - నిజాంపట్నం : తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవని పల్లపట్ల ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.అనసూయ అన్నారు.సోమవారం మండలంలోని కూచినపూడిలో ఐసీడీఎస్ సీడీపీఓ అనసూయ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకు కావలసిన పోషకాలు సమృద్ధిగా అందుతాయని,బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు.తల్లిపాలలో ఉండే యాంటీ బాడీలు బిడ్డను ఇన్ఫెక్షన్ నుండి కాపాడతాయని దీంతో బిడ్డలో ఐక్యూ లెవెల్స్ ఎక్కువగా ఉంటాయని,పిల్లలు చురుగ్గా ఉంటారని చెప్పారు.తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకే కాకుండా తల్లికి కూడా ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు.ప్రసవానంతర రక్తస్రావం తగ్గుతుందని, గర్భధారణ సమయంలో పెరిగిన బరువు తగ్గడం రొమ్ము,అండాశయ క్యాన్సరు టైప్ టు డయాబెటిస్ అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం మొదలుకొని తల్లుల్లో రాకుండా ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్.ఎల్లయ్య,పీహెచ్సీ వైద్యులు డాక్టర్ గౌతమి,సెక్టార్ సూపర్వైజర్లు వెంకటరత్నం,ప్రసూన,స్వరూపరాణి,బీపీసీ స్వప్న,మహిళా పోలీస్ నాగరాణి,అంగన్వాడీ కార్యకర్తలు,తల్లులు,గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని నాగులపాలెంలోగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో వివిధ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ కోసం దరఖాస్తులు అందించాలని కాలేజీ ప్రిన్సిపాల్ విశ్వరాణి సోమవారం తెలిపారు.పాఠశాలలో ఐదో తరగతికి 18 ఖాళీలు,కళాశాలలో ఎంఈసీ,సీఈసీ గ్రూపులలో 30 ఖాళీలు ఉన్నాయని తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులను తమ పాఠశాలలో అందించాలని ప్రిన్సిపల్ కోరారు.వివరాల 9000796498 సంప్రదించాలని ప్రిన్సిపల్ తెలిపారు.

సృజనాత్మకతో కూడిన విద్యను బోధించాలి

విశాలాంధ్ర - పర్చూరు : విద్యార్థులకు సృజనాత్మకతో కూడిన విద్యను బోధించాలని రాష్ట్ర పాఠశాలల పరిశీలన బృందం ప్రతినిధి రమేష్ తెలిపారు.స్థానిక జడ్పీ హైస్కూల్‌ను సోమవారం సందర్శించారు.పాఠశాల పరిసరాలను.మధ్యాహ్న భోజన పథకాన్ని,పాఠశాల రికార్డులను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.సంతృప్తి వ్యక్తం చేశారు. వారితో పాటు మండల విద్యాధికారులు శివ కోటేశ్వరరావు,వెంకటరామయ్య,హెచ్ఎం నాగిరెడ్డి, నాగమణి, సిఆర్ఎంటిలు ఉమామహేశ్వరరావు,సాయి కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

సింగరకొండ వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - అద్దంకి : వాసవి ధన్వంతరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సింగరకొండ శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు సోమవారం అన్నదానం నిర్వ హించారు.నాగులపాడు వాస్తవ్యులు కరి శ్రీనివాసరావు,శంకరాపురం వాస్తవ్యులు పేరం శ్రావణ్ కుమార్ దాతృత్వంతో అన్నదాన వితరణ చేశారు.ఆశ్రమ నిర్వాహకులు రావూరి రంగయ్య,ట్రస్ట్ అధ్యక్షులు తమ్మన శ్రీనివాసరావు,రోటరీ మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య పాల్గొన్నారు.

వాట్సాప్ సేవలపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నన్స్ ద్వారా అందిస్తున్న 530కిపైగా సేవలు గురించి ప్రజలుకి అవగాహన కలిపించ దానికి ప్రతి నెల 5వ తేది గ్రామ సచివాలయాల పరిధిలో సచివాలయం ఉద్యోగులు ర్యాలీ నిర్వహించాలి అని గ్రామ వార్డు సచివాలయం శాఖ వారు ఉత్తర్వులు జారీ చేశారని మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామ సచివాలయాల్లో మంగళవారం అన్ని గ్రామ సచివాలయాల్లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యదర్శులకి తెలియజేశారు.

ఆన్ లైన్ టూల్స్ లెర్నింగ్ సెమినార్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో రోటరీ కమ్యూనిటీ హాలులో పర్చూరు,చీరాల,వేటపాలెం,ఇంకొల్లు,క్షీరపురి చీరాల,పంగులూరు రోటరీ క్లబ్ సభ్యులకు ఆన్లైన్ టూల్స్ లెర్నింగ్ సెమినార్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన రీజినల్ జాయింట్ సెక్రటరీ గుత్తా వెంకటరత్నం మాట్లాడుతూ ఇంటరాక్ట్ క్లబ్‌లను,రోటరాక్ట్ క్లబ్‌లను ప్రారంభించే విధానం,రోటరీ ఫౌండేషన్‌కి,పోలియో ఫండ్‌కి సభ్యులు ఎన్ని డాలర్లు చెల్లించాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు.ఆన్‌లైన్ టూల్స్ రోటరీ ఇండియా యాప్ మార్గదర్శకులు నన్నపనేని బాలకృష్ణ ప్రొజెక్టర్ ద్వారా యాప్‌ను ఉపయోగించే విధానాన్ని వివరించా రు. నాగభైరు శ్రీనివాసరావు,జాలాది కృష్ణమూర్తి, తిరు మలశెట్టి లక్ష్మీ ప్రతాప్,పోలుదాసు రామకృష్ణ,వలివేటి మురళీకృష్ణ, బి. హేమంత్ కుమార్, డాక్టర్ బాబూరావు,డివి సురేష్,రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్వా డైమండ్స్ బ్రాంచ్ ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద రామకృష్ణ జ్యూలరీ మార్ట్ వారి స్వా డైమండ్స్ బ్రాంచ్‌ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

6న ప్రత్యేక అవసరాల పిల్లలకు మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - సంతమాగులూరు : సమగ్ర శిక్ష బాపట్ల వారి ఆధ్వర్యంలో అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు సంత మాగులూరు మండల ఎంఈఓలు వేమవరపు కోటేశ్వరరావు,దార్ల దినేష్ కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 6న సత్రం బడి,అద్దంకిలో క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.వైద్య నిర్ధారణ పరీక్షల అనంతరం అవసరమైన వారికి అలింకో బృందం వారి సౌజన్యంతో ఉచితంగా ఉపకరణాలు అందజేస్తారని పేర్కొన్నారు. అలాగే శిబిరానికి వచ్చే సమయంలో సదరం సర్టిఫికెట్,ఆధార్ కార్డు,రేషన్ కార్డులతో పాటు పాసుపోర్ట్ సైజు ఫోటోలను వెంట తెచ్చుకోవాలన్నారు.ఒకవేళ సదరం సర్టిఫికెట్ లేనివారు కూడా పాల్గొనవచ్చున్నారు.ఇతర సమాచారం కొరకు సహిత ఉపాధ్యాయులు ఫిలిప్ రెడ్డి ఫోన్: 63028 90867,కోటేశ్వరరావు ఫోన్ : 99498 05482లను ఫోన్ ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలి

విశాలాంధ్ర - వేమూరు : గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతంగా ఉంటే బిడ్డ ఆరోగ్యవంతంగా ఎదుగుతారని అంగన్వాడీ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు.గర్భిణీ స్త్రీల గృహ దర్శనం కార్యక్రమంలో భాగంగా సోమవారం అంబేద్కర్ నగర్ అంగన్వాడీ సెంటర్ పరిధిలో గర్భిణీ స్త్రీల గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. మెడికల్ కిట్లు అందజేశారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ధనమణి,పి.స్వాతి,ఆశ వర్కర్ కుమారిలు ఉన్నారు.

రాష్ట్రంలో ఎరువుల కొరతను నివారించాలి

- వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్రంలో యూరియా ఎరువులు కొరత రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున జిల్లా కలెక్టర్ని కోరారు.జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రైతులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జిలు మాజీ శాసనసభ ఉపసభాపతి కోనా రఘుపతి,పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాదె మధుసూదన్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ మురళికి అర్జీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పంటలు వెయసుకునే సమయానికి రైతులకు ఎరువుల కొరత ఏర్పడిందని సత్వరమే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.టీడీపీ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రైతులకు పలు హామీలు ఇచ్చి మరచిందన్నారు.సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లేదని సూపర్ సెవెన్ రూపంలో ఇచ్చిన హామీలను నిల పెట్టుకోక పోగా రైతులను మరిన్ని కష్టాలకు గురి చేస్తున్నారన్నారు.రైతులకు పెట్టుబడి సహాయం కింద సంవత్సరానికి రూ.20వేలు ఇస్తామని జూన్ 2024 సంవత్సరం నుంచే ఈ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు.రెండు సంవత్సరాలకు గాను ప్రతి రైతుకు రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.5000లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు.రైతులను ఈ రకంగా మోసం చేస్తూ వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతులు అధిక వడ్డీలకి అప్పులు తీసుకుని వాటి మీద ఆధారపడే పరిస్థితిని సృష్టించారన్నారు.రైతులకు గిట్టుబాటు ధర దొరకక రైతులు పండించిన పంటలను రోడ్డు మీద పడేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకునే ధరల స్థిరీకరణ నిధిని ఎత్తివేసి రైతులను కష్టాలు పాలు చేశారన్నారు.ఉచిత పంటల బీమాను రద్దుచేసి గత ఏడాది ఇన్సూరెన్స్లు చెల్లించకపోవడంతో రైతులకు బీమా డబ్బులు రాని పరిస్థితి ఏర్పడిందన్నారు.రైతులకు విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అండగా ఉన్న ఆర్బీకేల వ్యవస్థను పూర్తిగా నీరుగార్చి గ్రామస్థాయిలో రైతులకు చేదోడుగా ఉన్న వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. మరి ముఖ్యంగా రైతులకు ఎరువులను పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఎరువుల కొరతతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని ఆరోపణ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు మోదుగుల బసవ పున్నారెడ్డి,చేజర్ల నారాయణరెడ్డి,జోగి రాజా,నాయుడు జలారామిరెడ్డి,బుల్లిరెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మిలటరీ మద్యం విక్రేత అరెస్టు

13 మిలిటరీ మద్యం సీసాలు స్వాధీనం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మిలటరీ మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు నగరం ఎక్సైజ్ సీఐ ఎం.శ్రీరామ్ ప్రసాద్ తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఆఫీసర్ బాపట్ల వారి ఆదేశాల మేరకు నిజాంపట్నం మండలంలో మిలిటరీ మద్యం అమ్ముతున్నారని వచ్చిన సమాచారం మేరకు నగరం ప్రొహిబిషన్,ఎక్సైజ్ సీఐ ఎం.శ్రీరామ్ ప్రసాద్,బాపట్ల ఈఎస్టీఎఫ్ ఎస్ఐ ఆరేటి శ్రీనివాసరావు సంయుక్తంగా సిబ్బందితో కలిసి సోమవారం నిజాంపట్నం మండలంలో దాడులు నిర్వహించినట్లు చెప్పారు.ఈ దాడిలో కొనఫలం గ్రామంలో ఆడుసుమల్లి వీర శంకర్ వద్ద ఉన్న 13 మిలిటరీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవరైనా మిలిటరీ మద్యం అమ్మకాలు జరిపితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా మిలిటరీ మద్యం,నాన్ డ్యూటీ పైడ్ లిక్కర్ అమ్మకాలు జరుపుతున్నట్లు ఎవరికైనా సమాచారం తెలిస్తే నగరం ప్రొహిబిషన్,ఎక్సైజ్ సీఐ సెల్ 9490455599కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ దాడులలో ఎక్సైజ్ కానిస్టేబుల్ పి.శ్రీనివాసరెడ్డి,కె.వెంకట రమణ,కె.శ్రీనివాస్ రెడ్డి,కె.గోపి కృష్ణ,కె.మురళి నాగ వర్మ,సిబ్బంది పాల్గొన్నారు.స్టేషన్ డ్రైవర్ డైసన్,వెంకట స్వామి పాల్గొన్నారు.

డీడీవో కార్యాలయాన్ని సందర్శించిన వెంకటకృష్ణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల డివిజనల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కార్యాలయాన్ని డిప్యూటీ సీఈఓ ఓఎస్డీ కె.వెంకటకృష్ణ సోమవారం సందర్శించి స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. రెవెన్యూ శాఖలో ఆర్డీవో మాదిరిగా పంచాయతీ రాజ్ శాఖలో డిడిఓ పరిపాలన, అభివృద్ధి, సంక్షేమం, పర్యవేక్షణ,ఎన్నికల నిర్వహణ లాంటి కీలకమైన విధులను కూడా నిర్వహించాల్సి ఉంటుందని, డివిజన్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉండేలా సర్వసౌకర్యాలతో తమ కార్యాలయాలను తీర్చిదిద్దాలని ఓఎస్డీ వెంకటకృష్ణ సూచించారు. పంచాయతీ రాజ్ వ్యవస్థని గ్రామీణ పేద ప్రజలకు మరింత చేరువ చేసి,వారిని అభివృద్ధి చేసేందుకు డిడిఓకి ఎక్కువ అధికారాలు ఇచ్చి సదరు పోస్ట్‌ని శక్తి వంతంగా తీర్చిదిద్దడం జరుగుతుందని కావున అధికారులందరూ అంకిత భావంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని వెంకటకృష్ణ చెప్పారు. ఈటిసి ప్రిన్సిపాల్ డి.వెంకటరావు,జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇవో చొప్పర కృష్ణ,ఇ.ఇ.పిఆర్ వేణుగోపాల్‌రెడ్డి, బాపట్ల,రేపల్లె,చీరాల డిడిఓలు విజయలక్ష్మి, పద్మ,పద్మావతి,ఎంపిడిఓ బాబూరావు, డిఇపిఆర్ పి.రాజన్న,ఎఇ పిఆర్ మోహన్‌రావు పాల్గొన్నారు.

ఆక్రమించిన భూమిని స్వాధీనం చేసుకోవాలి

తహసీల్దార్‌కు కలెక్టర్ ఆదేశాలు



విశాలాంధ్ర - బాపట్ల : మండలంలోని వెస్ట్ బాపట్ల పంచాయతీ పరిధిలో మాత్మజిపురంలో ఎస్టీ యానాది సామాజిక వర్గానికి సంబంధించిన ప్రభుత్వ భూమిని,చెరువుని కొంతమంది ఆక్రమించుకొని భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చట్టమైన చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు అన్నారు.సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాపట్ల కలెక్టర్ జె.వెంకట మురళి దృష్టికి తీసుకువెళ్లారు.దీనిపై కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని మండల తహసీల్దారుకి ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన్ శక్తి రాష్ట్ర అధ్యక్షులు శీలం రోజన్ బాబు,జిల్లా అధ్యక్షులు మంచాల ఆనంద్ ఉదయ్కిరణ్,బహుజన సమాజ్ పార్టీ పట్టణ 9వ వార్డు ఇంచార్జ్ ఏపూర్ జోసెఫ్,ఒంటిమినేని సంజీవరావు,గంధాల పద్మ తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరరెడ్డికి ఎమ్మెల్యే వేగేశన నివాళి

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని 24వ వార్డు డ్రైవర్స్ కాలనీకి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు మున్నం నాగేశ్వరరెడ్డి మరణించగా వారి పార్థివ దేహానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కాపూరి శ్రీనివాసరెడ్డి,ప్రెసిడెంట్ కుట్టుబోయిన రమేష్,కుక్కల శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

సంగమేశ్వరరెడ్డి నాగభూషణం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని దుపాడు-2 దుపాడు-1 గ్రామలల్లో ఆత్మ ఒంగోలు వారి సౌజన్యంతో భూసారం పెంపొందించుట పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం త్రిపురాంతకం వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సంగమేశ్వరరెడ్డి బి టి యం నాగభూషణం మాట్లాడుతూ రైతులు తమకు వున్నా భూమిని తప్పక భూసార పరీక్షలు నిర్వహించాలి అన్నారు. మానవునికి ఆరోగ్య పరీక్ష ఎంత అవసరమో భూమికి భూసార పరీక్ష అంత అవసరం అన్నారు. భూసార పరీక్ష చేయడం వలన భూమిలో వున్నా సమస్యను గుర్తించవచ్చు అన్నారు. ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్ష తప్పనిసరి అని సూచించారు. ప్రభుత్వం ద్వారా భూసార పరీక్ష చేసుకున్న రైతుకు తన పొలం యొక్క పొలం సారాన్ని తెలిపే పత్రాన్ని అందించడం జరుగుతుంది అని వివరించారు. తద్వారా మన భూమిలో ఏ పంటను వేస్తే అధిక దిగిబడి వస్తుంది అనే విషయం మనలకు తెలుసుతుందన్నారు. గ్లైఫో సెట్ అనే కలుపు నివారిణి మందు క్యాన్సర్ కు కారణమని వాటి వాడకం ప్రభుత్వం నిలిపివేయడం జరిగిందని తెలిపారు. పంట మార్పిడి ద్వారా కూడా అధిక దిగుబడి వస్తుంది అన్నారు. 155251 టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రజలకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఈ అవకాశన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆళ్ల నాసర్ రెడ్డి మాట్లాడుతూ పూర్వమ్ మా పూర్వీకులు యంపలాకు,బందెదాకు ద్వారా పొలాల్లో మగ్గబెట్టి వ్యవసాయం చేసేవారని తెలిపారు. పూర్వం పండిన పంట తిన్న వారికి అధిక ఆయుష్ కలిగి వున్నారని సూచించారు. రసాయనాలు వాడిన మనం చిన్న వయస్సు లోనే అంతరించి పోతున్నామని వివరించారు. అధికారులు సూచలన మేరకే పురుగు మందులు వాడి అధిక దిగిబడి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఏఏ రామావత్ మంత్రు నాయక్, గుంటి అచ్యుతరావు మరియు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

పాత నేరస్థులపై నిరంతరం నిఘా

విశాలాంధ్ర -వెలిగండ్ల : పాత రేప్ కేసు నేరస్తులు గతంలో చేసిన తప్పులు భవిష్యత్లో చేయకుండా మంచి సత్ప్రవర్తనతో ఉండాలని, ఎస్ఐ కృష్ణ పావని అన్నారు. వెలిగండ్ల పోలీస్టేషన్ పరిధిలో ఉన్న పాత రేప్ కేసు నేరస్తులకు సెక్సువల్ అఫెండర్ షీటర్స్గా పేరు మార్చడం జరిగింది. క్రమంలో సెక్సువల్ అఫెండర్ షీటర్స్ కి సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పాత నేరస్తులపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలికలపై అఘాయిత్యాలు జరగకుండా ఉండడానికి శక్తి టీం శక్తి వారియర్స్ని ఏర్పాటు చేయడం జరిగింది. బాలికలను వేధిస్తే నూతన చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నమల్లేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్గా సుబ్బాయమ్మ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని అమ్మన్రోలు గ్రామంలోని శ్యామలాంబ సమేత చెన్నమల్లేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ గా గండు సుబ్బాయమ్మ మరో ఎనిమిది ధర్మకర్తలు కలిసి సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్యచౌదరి కుమారుడు సిద్దార్థచౌదరి హాజరయ్యారు. చైర్మన్తో పాటు ఎనిమిది మంది ధర్మకర్తలు చిరుపోతు సురేష్బాబు, దూపాటి వీరనారాయణ, పొదర్తి సుబ్బయ్య, వావిలాల లలితాదేవి, అజ్జం సరోజిని, మేకల శారద, మాచవరపు సురేష్, పబ్బిశెట్టి పవన్, ఎక్స్ అఫిషియల్ సభ్యులుగా కొల్లిపర నాగేశ్వరరావులు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా సుబ్బాయమ్మ మాట్లాడుతూ దేవస్థాన ప్రతిష్టను మరింత పెంచేలా కృషి చేస్తానన్నారు. స్వామివారి కైంకర్యాలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేసి భక్తుల విశ్వాసాన్ని చూరగొట్టానని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ఈవో దామా నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ వేణుగోపాలు టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్కుమార్, ఈదర వెంకటకృష్ణారావు, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ఇంటూరి శ్రీనివాసరావు, నాయకులు వలేటి రంగారావు, ఈదర అమర్ బాబు, మారెళ్ల జనార్ధనరావు, మెట్టుసుబ్బయ్య తదితరులు హాజరయ్యారు.

ప్రసాద్కు ఘన నివాళులు

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ శాసనసభ్యులు దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య సలహాదారు, విశ్రాంత ఎండిఓ చీమలమర్రి ప్రసాద్రావు (84) భౌతికాయానికి సోమవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ మంత్రివర్యులు ముక్కు కాశిరెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వాసవి సముదాయక సత్రాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు,జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, కౌన్సిలర్ దేవకి రాజీవ్, మాజీ ఎంపీటీసీ షేక్ డిష్ జిలాని, మాజీ కౌన్సిలర్ ఫయాజ్, సయ్యద్ నాయబ్ రసూల్, సిపిఐ రవి, హజరత్ అలీ, భూతల పల్లి కొండారెడ్డి, చెక్ పోస్ట్ ఫిరోజ్, జిలాని, రవి, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : పెద్ద దోర్నాలలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా దోర్నాల ప్రభుత్వ వైద్యుల నుంచి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అనంతరం ఆసుపత్రిలోని అన్ని గదులను పరిశీలించారు. కేంద్రంలో ఎక్స్రే గది, రక్త పరీక్ష గదులను పరిశీలించారు. అనంతరం వైద్యులతో సమీక్ష నిర్వహించారు. వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కేంద్రంలోని సిబ్బంది లోపాలు, సదుపాయాల కొరతలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనస్తీషియా, గైనకాలజీ వైద్యులు, పోస్టుమార్టం గది లేనప్పటికీ వాటిని త్వరిత గతిన అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నేషనల్ హైవే అథారిటీ సహకారంతో అంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోగులపై ప్రేమతో వ్యవహరించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో వైద్యులు నాగమహేశ్వరి దేవి, డాక్టర్ ఖాదరయ్య, డాక్టర్ లావణ్య, . డాక్టర్ సంజీవ్, నర్సులు, గంట వెంకటరమణారెడ్డి,.ల్యాబ్ టెక్నీషియన్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆధార్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-సీఎస్పురం : ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రంలో ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట రెడ్డి అన్నారు మండలంలోని ఉప్పలపాడు గ్రామ సచివాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ సేవలను మరింత సులభతరం చేయడం, ప్రజలకు సమయానికి సేవలు అందించడం లక్ష్యంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఆధార్ నమోదు, సవరణ లతో పాటు బయోమెట్రిక్ అప్డేట్స్, ఏదైనా పేర్లు, ఇంటిపేరు అడ్రసు, మొబైల్ నెంబర్ లింక్ చేసుకోవడం తదితర మార్పు చిన్నపిల్లలకు ఆధార్ చేయించుకోవాలని ప్రజలకు సూచించారు గ్రామ సచివాలయంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం పనిచేస్తుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కొత్త తిరుపతయ్య, దుగ్గిరెడ్డి శ్రీను, పులి రాజశేఖర్, బొర్రాజు నారాయణ, ఇండ్ల లక్ష్మణ్, చింతం నాగభూషణ్, ఆధార్ ఆపరేటర్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : కీర్తిశేషులు గుర్రం నరసింహనా యుదు, శ్రీమతి రమణమ్మ దంపతుల కుమారుదు గుర్రం నాగార్జున, శ్రీమతి హరిత దంపతుల గృహప్రవేశం కార్యక్ర మంలో కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని గుర్రం దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన గుర్రం నాగార్జున శ్రీమతి హరిత దంపతుల కుమారులు నాగ లోకేష్, నాగశశాంక్ ల పంచెల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దారపనేని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో దారపనేని కృష్ణ, నూతంగి వెంకటనారాయణ, మేడసాని చెన్నయ్య, శ్రీమతి లక్ష్మి దంపతులు పాల్గొని గుర్రం నాగార్జున, హరిత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

చెన్నయ్య సేవలు అభినందనీయం

- ఎస్పీ ఏఆర్ దామోదర్

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న గాలంకి చెన్నయ్య గత నెల తేది31న ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో చెన్నయ్యను జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ శాలువాతో, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. హోంగార్డ్ ఆర్ఐ సీతారామి రెడ్డి,ఏ ఆర్ ఎస్ ఐ కె.శ్రీనివాసరావు, కనిగిరి ఇన్స్పెక్టర్ ఏ ఆర్ హెచ్ సి గోపాల్ కృష్ణ పాల్గొన్నారు.

పొలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండలంలోని దేకనకొండ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వారి ఆధ్వర్యంలో ఆత్మ ప్రకాశం జిల్లా వారి సౌజన్యంతో పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణ పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ మాట్లాడుతూ రైతులు పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించినట్లయితే గులాబీ రంగు పురుగును నివారించ వచ్చునని తెలిపారు.

'ఏకాంత స్పర్శ'కవితా సంపుటి ఆవిష్కరణ

విశాలాంధ్ర - అద్దంకి : అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకలు సోమవారం అవనిగడ్డలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో అద్దంకి సాహితీ స్రవంతి అధ్యక్షులు ప్రముఖ వచన కవి చందలూరి నారాయణరావు రాసిన"ఏకాంత స్పర్శ"కవితా సంపుటిని ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు ఆవిష్కరించారు.ఏకాంత స్పర్శ మంచి కవిత్వానికి చిరునామా అని ప్రశంసించారు. అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చిన కవిత్వాన్ని రాస్తున్న మంచి కవులలో నారాయణరావు ఒకరని గతంలో ఆయన వ్రాసిన రెండు పుస్తకాల కవితలతో అందరికీ సుపరిచితులని అభినందించారు.కార్యక్రమంలో మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు,నన్నపనేని రాజకుమారి,శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్,మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ పాల్గొన్నారు.

మంత్రి జనార్దన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ వెలగపూడి సచివాలయంలో సోమవారం మర్యాదపూర్వంగా కలిశారు.బాపట్ల నియోజకవర్గంలోని కర్లపాలెం నుండి పెదపులుగువారిపాలెం రోడ్ల పరిస్థితిని వివరించి నూతన రోడ్ల నిర్మాణం కొరకు తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదనలను మంత్రి బిసి జనార్దన్ రెడ్డికి అందజేశారు.

అశోక్‌బాబుని పరామర్శించిన బసవపున్నారెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వేమూరు నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జి అశోక్ బాబు కాలువలో గుర్రపు డెక్క అడ్డుపడి నాలుగువేల ఎకరాలకు నీరు సరిగా అందని విషయం అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న దాన్ని అడ్డు తొలగించకపోవడంతో నిరాహార దీక్ష చేస్తూ ఆరోగ్యం క్షీణించటంతో ఆస్పత్రిలో చేరిన ఆయనని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బసవపున్నా రెడ్డి సోమవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పక్షపాత పార్టీ అని చెప్పుకునే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సత్వరమే స్పందించి పొలాలకు నీళ్లు అందకుండా అడ్డుగా ఉన్న కాలువలోని గుర్రపు డెక్కను తొలగించే విధంగా అధికారులను ఆదేశించాలన్నారు.మీరు చేయని పక్షంలో ప్రతిపక్ష వైసీపీ పార్టీ ఆ గుర్రపుడెక్కను తొలగించి పొలాలకు నీళ్ళు వెళ్ళే విధంగా చేస్తామని అంటే అడ్డుపడటం బాధాకరమన్నారు.ఈ సందర్భంగా నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ బాబుకు సంఘీభావం తెలియజేశారు.

పాఠశాలల తనిఖీ

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పలు పాఠశాలలను సోమవారం డైట్ కాలేజీ నుంచి వచ్చిన అకాడమిక్ ఇన్స్పెక్టర్ తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో ఒకటి రెండు తరగతుల విద్యార్థులలో అభ్యసన ప్రక్రియలను పరిశీలించారు. వారి సామర్థ్యాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. వై ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు భోజనాన్ని రుచి చూసి నాణ్యమైన భోజనం అందించాలంటూ ప్రధానోపాధ్యాయులు సుబ్బారావుకు సూచించారు. ఆయన వెంట ఎంఈఓ లు వస్త్రము నాయక్ సుబ్బారావులు ఉన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

-ధర్నా విజయవంతం కోసం కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని,విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపునకు వ్యతిరేకంగా ఈ నెల 5వ తేదీన విద్యుత్ కార్యాలయాల వద్ద సీపీఐ,సీపీఎం తదితర రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపు నిస్తూ చీరాల గడియార స్తంభం కూడలి వద్ద సమావేశం నిర్వహించి, ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీపీఐ బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం పారిశ్రామిక వేత్త అదానితో చేతులు కలిపి ప్రజలపై అధిక భారాన్ని మోపుతూ స్మార్ట్ మీటర్ల బిగింపుకు ఒప్పందం చేసుకున్న విషయాన్ని ప్రస్తుత ప్రభుత్వ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో వ్యతిరేకించారని, స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగుల గొట్టాలని నారా లోకేష్ అన్నారని గుర్తు చేశారు.కానీ నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒప్పందాన్ని రద్దు చేయక పోగా విద్యుత్ చార్జీలు పెంచి వసూలు చేస్తూ ప్రజలపై భారాన్ని మోపుతున్నారన్నారు.ట్రూ అప్ చార్జీల పేరిట అధిక భారాన్ని ప్రజలపై వేస్తున్నారన్నారు.స్మార్ట్ మీటర్ల ఖర్చులు మన మీదే వేస్తున్నారని,ప్రీ పెయిడ్ పద్ధతిలో బిల్లులు వసూలు చేయబోతున్నారన్నారు.ప్రజలందరం కలిసి ప్రభుత్వం ప్రజలపై అధిక భారం మోపే చర్యలను, కార్పొరేట్ల దోపిడీని కలిసి కట్టుగా ఎదుర్కొందామని, అందుకు వామపక్షాలు,రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన ధర్నాలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీపీఐ చీరాల నియోజకవర్గ కార్య దర్శి చిరమల ప్రకాష్‌బాబు,ఏఐటియుసీ చీరాల కార్యదర్శి బాసి పైడయ్య,బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు,చేనేత జన సమాఖ్య నాయకులు మాచర్ల మోహన్‌రావు,సీపీఎం నాయకు లు నలతోటి బాబూరావు,మోహన్ కుమార్ ధర్మ, ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు నిర్ణీత గడువులోపు పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : అర్జీదారుల సమస్యలు నిర్ణీత గడువులోపు చట్టపరిధిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సోమవారం నిర్వహించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకున్నారు.వారి సమస్యలు విని,వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి, అర్జీలను చట్టపరిధిలో త్వరితగతిన విచారించి నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించబడు తుందన్నారు.జిల్లా ప్రజలు స్వేచ్ఛగా తమ సమస్యలు విన్నవించుకోవచ్చునని తెలిపారు. అందజేసిన రాతపూర్వక అర్జీలను సంబంధిత పోలీస్ అధికారులకు పంపి త్వరితగతిన చట్టపరిధిలో విచారణ జరిపించి,బాధితుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను చట్ట పరిదిలో త్వరితగతిన విచారించి నిర్ణీత గడువులోపు సమస్య పరిష్కారం చూపని యెడల సంబంధిత పోలీస్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను హెచ్చరించారు.పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు,ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు ఇతర సమస్యల గురించి 67 మంది అర్జీదారులు తమ సమస్యలు విన్నవించుకున్నారు.వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు పంపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పి జగదీష్ నాయక్,పిజిఆర్ఎస్ సెల్ ఇనిస్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

రూ.3లక్షల ఎల్ఓసీ చెక్కు పంపిణీ

విశాలాంధ్ర - సంతమాగులూరు : వెల్లల చెరువుకు చెందిన షేక్ అజీజ్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు.శస్త్రచికిత్స చేయించు కొనే ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న సంతమాగులూరు మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు చింతా రామారావు చొరవ తీసుకుని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన మంత్రి వెంటనే వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసీకి సిఫార్సు చేశారు.అందుకు సంబంధించిన అర్హత పత్రాలు మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చాయి. సోమవారం రామారావు చేతులు మీదుగా బాధితుడు అజీజ్‌కు అందజేశారు.ఈసందర్భంగా మంత్రి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

గడియార స్తంభం కోసం స్థల పరిశీలన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఒకప్పుడు చీరాల పట్టణానికి ముఖ్యమైన కూడలిగా గడియార స్తంభం ఉండేది. నలువైపులా గడియారాలతో ప్రజలకు సమయాన్ని తెలియ చేస్తూ ఉపయోగకరంగా ఉండేది.కాల క్రమేణా చీరాల పట్టణ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గడియార స్తంభంను తొలగించి ఆ ప్రదేశంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేశారు.కానీ ఇప్పటికీ ఆ కూడలిని గడియార స్తంభం సెంటర్‌గా పిలుస్తూ ప్రజల హృదయాలలో నిలిచి పోయింది. మున్సిపల్ సమావేశాల్లో గడియార స్తంభం నిర్మాణం కోసం ఆమోదం పొందినప్పటికీ ఇంకా అనేక కారణాలతో నిర్మాణం ప్రారంభం కాలేదు.గడియార స్తంభం సాధన సమితి రూపంలో ఒక సమితి ఏర్పడి అందులో ప్రజలు భాగస్వాములై గడియార స్తంభం నిర్మాణం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.కాగా తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ మున్సిపల్ అధికారులు,చైర్మన్ మించాల సాంబశివరావు,కౌన్సిలర్లు,కూటమి నాయకులు,గడియార స్తంభం సాధన సమితి సభ్యులతో కలిసి గతంలో గడియార స్తంభం ఉన్న ప్రదేశాన్ని,నిర్మాణ సౌలభ్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాభీష్టం మేరకు గడియార స్తంభం నిర్మాణం చేసే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పారిశుద్ధ్యం మెరుగుకు ఆదేశాలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిప్యూటీ ఎంపీడీవో శివరామకృష్ణప్రసాద్ కార్యదర్శులకు ఆదేశించారు.సోమవారం మండల పరిషత్తు కార్యాలయం హాలులో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో దోమలు బెడద లేకుండా డ్రైనేజీలు,వీధుల్లో చెత్తాచెదారం,వ్యర్థాలను ఎప్పటికప్పుడు కార్మికులతో తొలగింపు చర్యలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా పంచాయతీ రికార్డులు,స్వామిత్వ సర్వేపై దిశానిర్దేశం చేశారు.